క్లుప్తంగా

క్రీడలకు ప్రాధాన్యం

తిరుపతి అర్బన్: బాలికలు విద్యతోపాటు క్రీడలకు ప్రాముఖ్యత ఇవ్వాలని కలెక్టర్ జీ.లక్ష్మీశ సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ×ఆడపిల్లల పరిరక్షణ, గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్ష నిషేధ చట్టం –1994₹ అంశంపై నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన మొత్తం 9 మంది విద్యార్థినులకు కలెక్టర్ బహుమతులు అందించారు. ప్రశంసా పత్రాలతో పాటు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి నగదు బహుమతి అందించారు. అనంతరం విద్యార్థినులతో కలిసి గ్రూప్ ఫొటో దిగారు. జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ శ్రీహరి, డీఈఓ వీ.శేఖర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు ఐశా, పావని, డీపీఎంఓ శ్రీనివాసులు, డీఈఎంవో బాబునెహ్రూరెడ్డి పాల్గొన్నారు.

సాహిత్య శాస్త్రంపై అవగాహన

తిరుపతి సిటీ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో సోమవారం సాహిత్య శాస్త్రంపై విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ముఖ్యఅతిథిగా మాజీ వీసీ ప్రొఫెసర్ హరేకృష్ణ శతపతి పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సాహిత్య శాస్త్రం శ్రోతలకు రసానందాన్ని, బ్రహ్మానందాన్ని కలిగిస్తుందన్నారు. ఈ శాస్త్రంలో రసవర్ణన వైశిష్ట్యాన్ని చక్కగా వివరించారని తెలిపారు. శాస్త్రంలోని నవరసాల గొప్పతనాన్ని వివరించారు. అనంతరం ప్రస్తుత వీసీ జీఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ సాహిత్య శాస్త్రంలో ఉన్న శాస్త్ర విజ్ఞానాన్ని విద్యార్థులకు, అధ్యాపకులకు తెలయజేసేందుకే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమనాథ్, డీన్ లలితా రాణి, సి.రంగనాథన్, ఆచార్యులు సత్యనారాయణ, జేబీ చక్రవర్తి పాల్గొన్నారు.

పుస్తకాల వితరణ

తిరుపతి కల్చరల్ : ఎస్వీయూనివర్సిటీలోని స్కాలర్స్ కోరిక మేరకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఎస్వీయూ లైబ్రరీ ద్వారా సుమారు 14 రకాల పుస్తకాలు ఒక్కొక్క రకం ఐదు చొప్పున సోమవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు దిండుకుర్తి నరసింహులు మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి చేపట్టే కార్యక్రమాల్లో తమ సంఘం ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ సురేంద్ర, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు శ్రీదేవి, చంద్రమౌళి, కృష్ణ, శ్రీధర్, రాధిక, హేమ పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకుని న్యాయం చేయండి

తిరుపతి కల్చరల్: తమకు పూర్వీకుల నుంచి వచ్చిన భూమిని కమ్యూనిస్టు పార్టీకి చెందిన వారమని పేర్కొంటూ కొందరు ఆక్రమించుకుని గుడిసెలు వేస్తున్నారని రేణిగుంట మండలం కరకంబాడికి చెందిన రైతు సిద్ధల రవి బాబు కోరారు. ఆయన సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. కరకంబాడి గ్రామ లెక్కదాఖలా సర్వే నంబర్ 153/1లో నున్న 44 ఎకరాల 95 సెంట్ల భూమిని ఆక్రమించుకుని గుడిసెలు వేస్తున్నారని వాపోయారు. అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

అన్ని భాషలకు మూలం సంస్కృతమే

తిరుపతి సిటీ : అన్ని భాషలకు మూలం సంస్కృతమేనని ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల సంస్కృత విభాగం అధ్యాపకులు కే కోటీశ్వరయ్య తెలిపారు. పద్మావతీ మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన తెలుగు సాహితీ సమితి ఉపన్యాస కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన సంస్కృత పంచ మహా కావ్యాలు అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రఘువంశం, కుమార సంభవం, కిరాతార్జునీయం, శిశుపాల వధ, నైషధ చరితంలోని ప్రధాన ఘట్టాలను వివరించారు. అనంతరం ఆయనను వర్సిటీ అధ్యాపకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు వై.సుభాషిని, బి.లక్ష్మీ ప్రియ, ఎన్.సుమలత తదితరులు పాల్గొన్నారు.

మరింత ఆకర్షణీయంగా 2025 టీటీడీ క్యాలెండర్లు

తిరుపతి(అలిపిరి): టీటీడీ –2025 క్యాలెండర్లను స్థానిక ఆలయాల చిత్రాలతో మరింత ఆకర్షణీయంగా రూపొందించాలని జేఈవో వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఆయన సోమవారం అధికారులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ భక్తులకు ఆహ్లాదకర, ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు టీటీడీ ఆలయాల వద్ద పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు. టీటీడీకి చెందిన ఖాళీ స్థలాల్లో నగరపాలక అధికారులతో సమన్వయం చేసుకుని మొక్కలు నాటాలన్నారు. శేషాచలం అడవుల్లో అకేషియా చెట్ల స్థానంలో ఔషధ మొక్కలు పెంచాలని సూచించారు. టీటీడీలో జరుగుతున్న వివిధ ఇంజినీరింగ్ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. డెప్యూటీ ఈవో గోవిందరాజన్, డీఎఫ్‌వో శ్రీనివాస్, రవాణా విభాగం జీఎం శేషారెడ్డి, డీఈవో భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

బలిజల ఐక్యతను చాటుదాం

- 16న శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఘనంగా జరుపుకుందాం
- 21న తిరుపతిలో బలిజల సమావేశం
- డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ


మాట్లాడుతున్న డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి మంగళం : తిరుపతి నగరంలోని బలిజకులస్తులంతా ఐక్యతను చాటుదామని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ కోరారు. ఆయన సోమవారం తిరుపతిలోని సింధూరి పార్క్ హోటల్లో బలిజ కులస్తులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, భూమన అభినయ్‌రెడ్డి తిరుపతి అభివృద్ధికి రాత్రింబవళ్లు శ్రమిస్తున్న తీరును వివరించారు. తిరుపతి అభివృద్ధి పట్టని కొందరు బలిజ నాయకులమని పేర్కొంటూ కులాలను అడ్డం పెట్టుకుని ఓట్లు అడిగేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. వారికి ఎన్నికల సమయంలో మాత్రమే బలిజలు గుర్తుకు వస్తారని ఆరోపించారు. మాయమాటలు చెప్పే వారిని నమ్మవద్దని హెచ్చరించారు. ఎన్నికల్లో కులాలను చూసి కాకుండా అభివృద్ధిని చూసి ఓట్లు వేద్దామని పిలుపునిచ్చారు. ఇప్పటికైనా కులాలు కూడు పెట్టవన్న విషయాన్ని బలిజలంతా గ్రహించి తిరుపతి అభివృద్ధే ధ్యేయంగా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని గెలిపించుకుందామన్నారు. ఈ నెల 16వ తేదీన శ్రీకృష్ణదేవరాయల జయంతిని తిరుపతిలో బలిజలంతా ఒక్కటై ఘనంగా నిర్వహించుకుందామని కోరారు. అలాగే ఈ నెల 21వ తేదీ తిరుపతిలో నిర్వహించనున్న భారీ బలిజల సమావేశంలో బలిజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, డాక్టర్ అనీష్‌రాయల్, దూది కుమారి, బలిజ నాయకులు చిన్నముని, నందగోపాల్, బాలిశెట్టి కిషోర్, మద్దాలి శేఖర్, దొరైరాజ్, బెల్లం సురేష్, అనీల్‌రాయల్, సురేష్‌రాయల్, వెంకటేష్‌రాయల్, దూది శివ, పసుపులేటి సురేష్, డిష్ చంద్ర, కరాటే శీను, సుబ్బు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మేయర్‌తో భేటీ



తిరుపతి తుడా: తిరుపతి నగరపాలక సంస్థ నూతన అదనపు కమిషనర్ చరణ్‌తేజరెడ్డి సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీషను మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ప్రతి బిడ్డా చదువుకోవాలి


ఎర్రావారిపాళెంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి రఘునాథరెడ్డి

- విద్యతోనే కుటుంబం అభివృద్ధి
- బిడ్డల చదువులకు జగనన్న పెద్దపీట
- గణనీయంగా పెరిగిన ఉత్తీర్ణత శాతం
- ఎమ్మెల్యే సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి

భాకరాపేట: ప్రతి బిడ్డ చదువుకుని, ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం జగనన్న సంకల్పమని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎర్రావారిపాళెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర విద్యా సామగ్రిని అందించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్యతోనే కుటుంబంలో అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. నాడు వైఎస్ఆర్ ప్రవేశ పెట్టిన విద్యాదీవెనను నేడు జగనన్న అమలు చేయడంతోపాటు అమ్మఒడి, వసతి దీవెన తదితర మరిన్ని పథకాలను తీసుకొచ్చి తల్లిదండ్రులకు బిడ్డల చదువులు భారం లేకుండా చేశారన్నారు. అలాగే విదేశీ విద్యకు కూడా పెద్ద పీట వేశారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలల్లో వసతులు కల్పించడం, విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారికి బహుమతులు ప్రదానం చేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో పిల్లలకు కాలేజీ సీట్లు, వసతి కేంద్రాల్లో సీట్లు విషయంలో ఎప్పుడు వచ్చిన వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెమ్మ, చెంగల్‌రెడ్డి, ఎంఈవో బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, వైఎస్ఆర్ సీపీ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసమే టీడీపీ నేతల విమర్శలు


మాట్లాడుతున్న కార్పొరేటర్ తమ్ముడు గణేష్

తిరుపతి కల్చరల్: రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికే టీడీపీ నేతలు విమర్శలు చేస్తున్నారని వైఎస్సార్ సీపీ నేతలు ధ్వజమెత్తారు. మూడో వార్డు కార్పొరేటర్ తమ్ముడు గణేష్ సోమవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. ఓటరు జాబితాలో జరిగిన పొరపాటును పట్టుకుని టీడీపీ నేత కృష్ణయాదవ్ తనకు తండ్రి ఎవరు అంటూ వ్యక్తిగత విమర్శలు చేసి తమ కుటుంబాన్ని అభాసు పాలు చేయడం తగదన్నారు. తన తండ్రి డి.సుబ్రమణ్యంరెడ్డి, తల్లి తులసీదేవి, తమ్ముడు మహేష్‌కుమార్ అన్న విషయాన్ని తెలుసుకోవాలన్నారు. తిరుచానూరులోనున్న తాను మూడో వార్డుకు కాపురం మార్చానని, దీంతో ఓటరు జాబితాలో అడ్రస్ మార్పు కోసం దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో జరిగిన పొరపాటును దొంగ ఓట్లుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం వారి కుటిల రాజకీయానికి నిదర్శనమన్నారు. తనను ప్రజలు 1600 ఓట్లతో కార్పొరేటర్‌గా గెలిపించారని, స్థానికుడిగా కృష్ణయాదవ్ ఎందుకు గెలవలేదని ప్రశ్నించారు. నరసింహయాదవ్ తుడా చైర్మన్‌గా ఉన్న సమయంలో తన ఇంటి వెనుకనున్న శ్మశాన స్థల మండపాన్ని ఆక్రమించుకున్నాడని, ఇప్పుడు అక్కడ మూడంతస్తుల భవనాన్ని నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఎవరు అభివృద్ధి పనులు చేశారో చర్చించడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, కార్పొరేటర్ మునిరామిరెడ్డి మాట్లాడుతూ తమ్ముడు గణేష్‌పై టీడీపీ నేత కృష్ణయాదవ్ చేసిన విమర్శలు దుర్మార్గమన్నారు. దొంగ ఓట్ల సంస్కృతి టీడీపీదేనన్న విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఇప్పటికైనా విమర్శలు మానుకోవాలని, లేని పక్షంలో ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వెంకటేశ్వరావు, కుమార్, జయచంద్ర, రాజేంద్ర పాల్గొన్నారు.

కుమ్మరుల సంఘం జోనల్ అధ్యక్షుడిగా నరసయ్య


నరసయ్యకు నియామక పత్రం ఇస్తున్న రవికుమార్

తిరుపతి కల్చరల్ : కుమ్మరుల అభివృద్ధి సంక్షేమ సంఘం రాయలసీమ జోనల్ అధ్యక్షుడిగా పి.నరసయ్యను ఎంపిక చేసినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొన్నా రవికుమార్ తెలిపారు. ఆయన సోమవారం ప్రెస్‌క్లబ్‌లో నరసయ్యకు నియామక పత్రం అందజేశారు. నరసయ్య మాట్లాడుతూ రాయలసీమలోని కుమ్మరుల సంక్షేమానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. డి.లక్ష్మయ్య, చంద్రమోహన్, నాగార్జున, మోహన గోవిందరాజులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక


విద్యార్థులు, గైడ్ టీచర్లను అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు ఎం.సురేంద్రబాబు

తిరుపతి ఎడ్యుకేషన్ : ఈ నెల 10, 11వ తేదీల్లో శ్రీకాళహస్తిలో ఇన్‌స్పైర్ మనక్ జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహించారు. ఇందులో తిరుపతిలోని టీటీడీ విద్యాసంస్థ కోదండరామ స్వామి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల విద్యార్థులు మూడు సైన్స్ వర్కింగ్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. అందులో సైన్స్ ఉపాధ్యాయుడు బి.రెడ్డి నాయక్ పర్యవేక్షణలో పదో తరగతి విద్యార్థి ఎస్.వినయ్ రూపొందించిన మానిటరింగ్ ది సేఫ్టీ ఆఫ్ పిలిగ్రిమ్స్ ఇన్ తిరుమల, అలాగే సైన్స్ ఉపాధ్యాయులు కె.రాధ, టీవీ శైలజ పర్యవేక్షణలో ఆరో తరగతి విద్యార్థిని బి.సోనీ రూపొందించిన కిచెన్ గార్డెన్ జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ మనక్ సైన్స్ ప్రదర్శనకు ఎంపికయ్యాయి. విద్యార్థులు, గైడ్ టీచర్లను టీటీడీ డీఈవో ఎం.భాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎం.సురేంద్రబాబు అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ చాటి జాతీయ స్థాయికి ఎంపికవ్వాలని ఆకాంక్షించారు.

విద్య సర్వత్రా పూజయామ్యహం


విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: విద్య అనేది ప్రపంచంలో ఎక్కడైనా పూజింపబడుతుందని, ప్రతి ఒక్కరూ విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అన్నారు. ఆమె సోమవారం 25 ప్రభుత్వ పాఠశాలల్లోని 1154 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్యాడ్లు, పజిల్ షీట్లను పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో మెరుగుపరచడంతో పాటు అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక తదితర పథకాల ద్వారా పేద విద్యార్థులకు అండగా నిలుస్తోందన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు.

ఘనంగా నులిపురుగుల నివారణ దినోత్సవం


అల్బెండజోల్ మాత్రలను విద్యార్థులకు అందజేస్తున్న వీసీ భారతి

తిరుపతి సిటీ : పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ బ్యూరో, వర్సిటీ ఆరోగ్య కేంద్రం సంయుక్తంగా సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూజీ విద్యార్థులకు పరిశుభ్రత, ఆరోగ్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆల్బెండజోల్ మాత్రలు, సిరప్‌లను అందజేశారు. వీసీ భారతి, ఆచార్యులు ఎం విద్యావతి, గంగా భవాని, ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అనన్య, 200 మంది అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందనకు వినతుల వెల్లువ


వినతులు స్వీకరిస్తున్న ఎస్ఈ మోహన్, డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ

తిరుపతి తుడా: స్పందన, డయల్ యువర్ కమిషనర్‌కు ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఈ టి.మోహన్ డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. డయల్ యువర్ కమిషనర్‌కు 8, స్పందనకు 46 సమస్యలపై ఫిర్యాదులు అందాయి. వాటిల్లో మొదటగా డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ ఫిర్యాదు చేస్తూ మజ్జిగ కాలువ వద్ద 7 ఎకరాల్లో కడుతున్న నిర్మాణాలను నిలుపుదల చేయాలని, టౌన్ ప్లానింగ్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరారు. హెల్త్ వర్కర్స్‌కి తోపుడు బండ్ల స్థానంలో మినీ ట్రక్స్ ఏర్పాటు చేయాలని, అనాథ శవాలను తీసుకెళ్లేందుకు వాహనాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. 25వ డివిజన్ కార్పొరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు నరసింహచారి తమ వార్డులోని సచివాలయానికి లిఫ్ట్ సౌకర్యం కలిపించాలని కోరారు. 50వ డివిజన్ కార్పొరేటర్ బోకం అనిల్ కుమార్ తిమ్మినాయుడుపాళెం హరిజనవాడలో తెలుగుగంగ నీటి సరఫరా లైన్ ఏర్పాటు కోసం రోడ్లు తవ్వి ప్యాచ్ వర్క్ చేయకుండా నిర్లక్ష్యంగా వదిలేశారని ఫిర్యాదు చేశారు. వచ్చిన ప్రతి సమస్యను కమిషనర్ అదితి సింగ్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, మున్సిపల్ ఇంజినీర్ వెంకట్రామిరెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, రెవెన్యూ అధికారి సేతుమాధవ్ పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యే సీఎం జగనన్న లక్ష్యం
- తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


పుదిపట్లలో పిల్లలకు విద్యా సామగ్రి అందజేస్తున్న తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: విద్యతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం రెండో రోజు పెరుమాళ్లపల్లి, పుదిపట్ల, చెర్లోపల్లి, పేరూరు, తుమ్మలగుంట, అవిలాల, సాయి నగర్, పద్మావతీపురం, వేదాంతపురం పంచాయతీల్లోని పాఠశాల విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. చెర్లోపల్లి స్కూల్లో విద్యార్థులు సైతం మోహిత్‌రెడ్డితో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీపడ్డారు. ఆయా పాఠశాలలో విద్యాబోధన, క్రీడలు వంటి అంశాలపై ఆరా తీస్తూ మోహిత్‌రెడ్డి విద్యార్థులతో ముచ్చటించారు. చెర్లోపల్లి పాఠశాలలో విద్యార్థులతో కలిసి మోహిత్ రెడ్డి మధ్యాహ్న భోజనం తిన్నారు.

సేవకు అధిక ప్రాధాన్యం

చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో మనిషికి తిండి, బట్టలు, వసతితోపాటు విద్య అత్యంత ఆవశ్యకమని తెలిపారు. వాతావరణంలో మార్పులు, కోవిడ్ –19, కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అనేక కారణాలతో విద్యా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. వేగంగా మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఆరోగ్యకరమైన ఆలోచనలను పెంపొందించడం, అవసరమైన నైపుణ్యాలను అందించడానికి నాణ్యమైన విద్య అవసరమన్నారు. నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరికీ అందించేందుకు సీఎం జగనన్న సంకల్పించారని వివరించారు. దేశంలోనే రాష్ట్రాన్ని నూరు శాతం అక్షరాస్యత దిశగా చర్యలు చేపడుతున్నారన్నారు. అందుకు అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్ మెంట్, విద్యా దీవెన, విద్యా కానుక వంటి పథకాలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణతో చిన్నప్పటి నుంచి విద్యపై ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చదువంటే ఎనలేని మక్కువ, చదువుకున్న వారంటే ఎంతో గౌరవమని వివరించారు. ఆయన అభిప్రాయాలకు అనుగుణంగా తాను కూడా ఉన్నత చదువు అభ్యసించానని తెలిపారు.

క్లుప్తంగా

సంత ప్రజలకు ఎమ్మెల్యే భోజనాలు


సంతలో ప్రజలకు భోజనాలు వడ్డిస్తున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు

పాకాల: ఆర్టీసీ బస్టాండ్‌కు సమీపంలో నిర్వహిస్తున్న వారపు సంతలో రైతులు, వ్యాపారులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఉచితంగా భోజనాలను అందజేశారు. సోమవారం స్థానిక వైఎస్సార్‌ సీపీ నాయకుల చేతుల మీదుగా భోజనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు, సన్న, చిన్నకారు రైతులు, వ్యాపారులు భోజనాలకు ఇబ్బందులు పడకూడదని, అందరూ బాగుండాలనే ఉద్దేశంతో భోజనాలను సరఫరా చేస్తున్నారని వివరించారు. పాకాలతోపాటు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో జరిగే వారపు సంతల్లో భోజనాలను సరఫరా చేస్తున్నారని వివరించారు. అన్ని సమయాల్లో తమకు అండగా ఉండే ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబానికి రుణపడి ఉంటామని, రాబోయే ఎన్నికల్లో వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు.

శ్రీభీమేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో శ్రీభీమేశ్వర స్వామి

భాకరాపేట: చిన్నగొట్టిగల్లులోని శ్రీమాణిక్యాంబదేవి సమేత శ్రీభీమేశ్వర స్వామివారి ఆలయంలో కార్తీక సోమవారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. వేకువ జామున స్వామి, అమ్మవార్లకు అభిషేకం, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో రుద్రాభిషేకం, కలశపూజ కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు చిన్నారి స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ఎమ్మెల్యే పెళ్లి కానుక అందజేత


పెళ్లి కానుకను అందజేస్తున్న వైఎస్సార్‌ సీపీ నాయకులు

పాకాల: నూతనంగా ఒక్కటి కాబోయే వధూవరులకు చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పెళ్లి కానుకను అందజేశారు. శనివారం స్థానిక వైఎస్సార్‌ సీపీ నాయకుల చేతుల మీదుగా ఈ కానుకను అందజేశారు. మండలంలోని మేజర్‌ పంచాయతీ అయిన పాకాలలోని సచివాలయం–2 పరిధిలో వధూవరులు పి.పూజిత, ఆర్‌.సందీప్‌కుమార్‌లకు బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, భాసికాలు, పట్టు బట్టలు, తిరుమల శ్రీవారి ప్రసాదం, గ్రీటింగ్‌ కార్డును అందజేశారు. నియోజకవర్గంలో జరిగే అన్ని పెళ్లిళ్లకు ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఇలా పెళ్లి కానుకలను అందజేయడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సురేఖ, బీసీ సెల్‌ మండల అధ్యక్షుడు మధుబాబు, కన్వీనర్‌ సుధాకర్‌, నాయకులు కాముడు, మురళీకృష్ణ, చంద్రశేఖర్‌, నిత్యానంద, ఆంథోని, రాజా, సునీల్‌, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వివాహ కానుక పంపిణీ


వరుడి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే వివాహ కానుకను అందజేస్తున్న నాయకులు

చంద్రగిరి: ఎమ్మెల్యే డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి అందజేసిన ఎమ్మెల్యే వివాహ కానుకను సోమవారం వైఎస్సార్‌ సీపీ నాయకులు నూతన వధూవరులకు అందజేశారు. మండలంలోని ఐతేపల్లి పంచాయతీ ఎస్వీ కొత్తపల్లికి చెందిన పవన్‌కుమార్‌, లిఖితలకు వివాహం నిశ్చయమైంది. ఈ సందర్భంగా సర్పంచ్‌ ఫాజిలా, వైఎస్సార్‌ సీపీ డివిజన్‌ అధ్యక్షుడు అగరాల దేవారెడ్డి నూతన వధూవరులకు ఎమ్మెల్యే డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్‌ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పంపించిన బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, భాసికాలు, ముహూర్తపు పట్టు వస్త్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, అమ్మవారి పసుపు–కుంకుమతో కూడిన కానుకను అందజేశారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ డైరెక్టర్‌ మల్లం రాజశేఖర్‌, పంచాయతీ అధ్యక్షుడు కిషోర్‌, మాజీ సర్పంచ్‌ ఉమర్‌ సాహెబ్‌, అంజద్‌ ఖాన్‌, మధు, నాగరాజు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే ఉజ్వల భవిత

- ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యే సీఎం జగనన్న లక్ష్యం
- తుడా చైర్మన్‌ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
- తిరుపతి రూరల్‌ మండలంలో నోట్‌ పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు సెల్ఫీ తీసిస్తున్న తుడా చైర్మన్‌ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి


చెర్లోపల్లి స్కూల్లో పుస్తకాలను పంపిణీ చేస్తున్న తుడా చైర్మన్‌ మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్‌: ఉజ్వల భవిష్యత్తును రూపొందించడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుందని తుడా చైర్మన్‌, వైఎస్సార్‌ సీపీ చంద్రగిరి సమన్వయ కర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. పిల్లలు దేశానికి భావి పౌరులు.. వారి ఎదుగుదలలో విద్య ఆర్థిక, సామాజిక అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, రైటింగ్‌ ప్యాడ్స్‌, మెదడుకు పదునుపెట్టే పజిల్‌ షీట్‌ల పంపిణీకి తుడా చైర్మన్‌ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. సోమవారం రెండో రోజు తిరుపతి రూరల్‌ మండలం పరిధిలోని పెరుమాళ్లపల్లి, పుదిపట్ల, చెర్లోపల్లి, పేరూరు, తుమ్మలగుంట, అవిలాల, సాయినగర్‌, పద్మావతీ పురం, వేదాంతపురం పంచాయతీల్లోని పాఠశాల విద్యార్థులకు అందజేశారు. చెర్లోపల్లి స్కూల్లో విద్యార్థులు సైతం కాబోయే ఎమ్మెల్యే అంటూ మోహిత్‌రెడ్డితో సెల్ఫీలు తీసుకునేందుకు పోటీపడ్డారు. ఒక్కొక్కరు తీసుకుంటుండగా వారి నుంచి ఫోన్‌ తీసుకున్న మోహిత్‌రెడ్డి గ్రూప్‌ సెల్ఫీ తీశారు. ఆయా పాఠశాలలో విద్యాబోధన, క్రీడలు వంటి అంశాలపై ఆరా తీస్తూ మోహిత్‌రెడ్డి విద్యార్థులతో ముచ్చటించారు. ప్రభుత్వం పాఠశాలల ఆధునీకరణ, విద్యాబోధనలో మార్పులు, యూనిఫాం, బూట్లు ఇవ్వడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. చెర్లోపల్లి పాఠశాలలో విద్యార్థులతో కలిసి మోహిత్‌ రెడ్డి మధ్యాహ్న భోజనం తిన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో 395 పాఠశాలల్లో 23,150 మంది విద్యార్థులకు ఉచితంగా నోట్‌ పుస్తకాల పంపిణీకి చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే.


చెర్లోపల్లిలో మధ్యాహ్న భోజనం చేస్తూ విద్యార్థులతో ముచ్చటిస్తున్న మోహిత్‌రెడ్డి


పుదిపట్ల పంచాయతీలో...

సేవకు అధిక ప్రాధాన్యం

ఈ సందర్భంగా చెవిరెడ్డి మోహిత్‌ రెడ్డి మాట్లాడుతూ.. నేటి పోటీ ప్రపంచంలో మనిషికి తిండి, బట్టలు, వసతితోపాటు విద్య అత్యంత ఆవశ్యకమని తెలిపారు. వాతావరణంలో మార్పులు, కోవిడ్‌ –19 మహమ్మారి, కృత్రిమ మేధస్సు వినియోగం వంటి అనేక కారణాలతో విద్యా రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. వేగంగా మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా ఆరోగ్యకరమైన ఆలోచనలను పెంపొందించడం, అవసరమైన నైపుణ్యాలను అందించడానికి నాణ్యమైన విద్య అవసరమన్నారు. నాణ్యమైన విద్యను ప్రతి ఒక్కరికీ అందించేందుకు సీఎం జగనన్న సంకల్పించారని వివరించారు. దేశంలోనే రాష్ట్రాన్ని నూరు శాతం అక్షరాస్యత దిశగా చర్యలు చేపడుతున్నారన్నారు. అందుకు అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌ మెంట్‌, విద్యా దీవెన, విద్యా కానుక వంటి పథకాలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణతో చిన్నప్పటి నుంచి విద్యపై ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికి చదువంటే ఎనలేని మక్కువ, చదువుకున్న వారంటే ఎంతో గౌరవమని వివరించారు. ఆయన అభిప్రాయాలకు అనుగుణంగా తాను కూడా ఉన్నత చదువు అభ్యసించానని తెలిపారు. నియోజకవర్గంలో విద్యార్థులకు సాయం అందించాలని సంకల్పించి పుస్తకాల పంపిణీ చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ ప్రక్రియ దశాబ్ద కాలంగా కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్య సర్వత్రా పూజయామ్యహం..


విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: విద్య అనేది ప్రపంచంలో ఎక్కడైనా పూజింపబడుతుందని, ప్రతి ఒక్కరూ విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకోవాలని ఎమ్మెల్యే డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి అన్నారు. సోమవారం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నోటు పుస్తకాలు, ప్యాడ్లు, పజిల్‌ షీట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మండల పరిధిలోని 25 పాఠశాలల్లో చదువుతున్న 1154 మంది విద్యార్థులకు ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాల వద్ద ఆమెకు పాఠశాల యాజమాన్యంతోపాటు స్థానిక ప్రజా ప్రతినిధులు స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. పంపిణీ అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌ స్థాయిలో మెరుగుపరచడంతోపాటు అమ్మ ఒడి, జగనన్న విద్యా కానుక తదితర పథకాల ద్వారా పేద విద్యార్థులకు అండగా నిలుస్తోందన్నారు. సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థులు కూడా ఒక లక్ష్యంతో విద్యను అభ్యసించి, స్వంత ఊరికి, కన్న తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులను తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. తమ బిడ్డల భవిష్యత్తు కోసం విద్యా సామగ్రిని ఉచితంగా పంపిణీ చేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

ప్రతి బిడ్డా చదువుకోవాలి


నోటు పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేస్తున్న చెవిరెడ్డి రఘునాథరెడ్డి

భాకరాపేట: ప్రతి బిడ్డ చదువుకుని, ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం జగనన్న సంకల్పమని చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఎర్రావారిపాళెం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతర విద్యా సామగ్రిని అందించారు. చెవిరెడ్డి రఘునాథరెడ్డి మాట్లాడుతూ నాడు వైఎస్సార్‌ ప్రవేశ పెట్టిన విద్యాదీవెనను నేడు జగనన్న అమలు చేయడంతోపాటు అమ్మఒడి, వసతి దీవెన తదితర పథకాలను తీసుకొచ్చి తల్లిదండ్రులకు బిడ్డల చదువులు భారం లేకుండా చేశారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్‌ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలల్లో వసతులు కల్పించడం, విద్యార్థులను ప్రోత్సహించేందుకు వారికి బహుమతులు ప్రదానం చేస్తున్నారన్నారు. ఎంపీపీ రెడ్డెమ్మ, చెంగల్‌రెడ్డి, ఎంఈవో బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షుడు నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

19 పాఠశాలల్లో పుస్తకాల పంపిణీ


విద్యార్థులకు విద్యాసామగ్రి అందిస్తున్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

రామచంద్రాపురం: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సోదరుడి కుమారుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని 19 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 764 మంది విద్యార్థులకు మండల ఇన్‌చార్జి నల్లందుల సుధాకర్‌రెడ్డితో కలసి విద్యాసామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు నోటు పుస్తకాలు, రైటింగ్‌ ప్యాడ్స్‌, బ్రెయిన్‌ ఎక్సర్‌సైజ్‌ పజిల్‌ షీట్లను పంపిణీ చేశారు. ఎంపీపీ ఏవీ బ్రహ్మానందరెడ్డి, జెడ్పీటీసీ ఢిల్లీరాణి, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్‌ రఘునాథరెడ్డి, సీనియర్‌ నాయకులు దామోదర్‌రెడ్డి, భానుకుమార్‌రెడ్డి, డివిజన్‌ అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీలు కృష్ణవేణమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, రాజేష్‌, యశ్వంత్‌, పుష్పకాంత్‌రెడ్డి, ఎంఈఓలు మార్కొండయ్య నాయుడు, జయవేలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తొండవాడలో ఎన్‌ఎస్‌ఎస్‌ క్యాంపు

చంద్రగిరి: తొండవాడ పంచాయతీలో సోమవారం శ్రీపద్మావతమ్మ ప్రభుత్వ నర్సింగ్‌ కళాశాల ఆధ్వర్యంలో ఎన్‌ఎస్‌ఎస్‌ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీఓ సూర్య సాయి, కళాశాల ప్రిన్సిపల్‌ మరియా రోజమ్మ పాల్గొన్నారు. ముందుగా జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. తిరుపతి నగరానికి అత్యంత సమీపంలోని తొండవాడ గ్రామం అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందిందన్నారు. ఇక్కడ పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాలు ప్రజలకు ఆశించిన స్థాయిలో ఉండడం సంతోషదాయకమన్నారు. ఈ క్యాంపు ద్వారా తొండవాడ గ్రామ ప్రజలకు పరిసరాల పరిశుభ్రత, ఇంటి వ్యర్థ పదార్థాలను సరైన పద్ధతిలో తొలగించే విధానాలు, ధూమపానం, మద్యపానం వలన కలిగే ఆరోగ్య సమస్యలు ప్రజలకు వివరించాలని సూచించారు. అంతేకాకుండా గర్భాశయ క్యాన్సర్‌కు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తామని, మహిళలందరూ కూడా వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 50 మంది ఎన్‌ఎస్‌ఎస్‌ వలంటీర్లు, కళాశాల సిబ్బంది ఈ క్యాంపులో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ మల్లం దీపిక రెడ్డి, సింగిల్‌ విండో చైర్మన్‌ మల్లం చంద్రమౌళిరెడ్డి, హెల్త్‌ ఆఫీసర్‌ డాక్టర్‌ శశికళ, డాక్టర్‌ లీలావతి, మునిరేఖ, నస్రీన్‌ బేగం పాల్గొన్నారు.

ఇష్టంగా చదవండి

- విద్యా కానుక అందజేత
- పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి


విద్యార్థులతో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి

పాకాల: ప్రపంచంలోని అన్ని దేశాలతో మన దేశం కూడా అభివృద్ధి చెందాలంటే విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఉన్నత శిఖరాలకు చేరుకుని ఎన్నో అద్భుతాలు సృష్టించాలని చంద్రగిరి ఎమ్మెల్యే తనయుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని ఊట్లవారిపల్లి, చిన్నగోర్పాడు, పెద్దగోర్పాడు, కూనపల్లి, గానుగపెంట, చిగరపల్లి, ఓసీపల్లి జెడ్పీ హైస్కూల్‌, కొత్త ఒడ్డిపల్లి, మద్దినాయనపల్లి, రమణయ్యగారిపల్లి, మీఎస్‌ పేట, వల్లివేడు ఎంపీపీ పాఠశాలలు, పదిపుట్లబైలు ఎంపీయూపీ పాఠశాల, దామలచెరువు జెడ్పీ హైస్కూల్‌, ఎంపీపీ పాఠశాలల్లో విద్యార్థులకు అభ్యసన సామగ్రిని పంపిణీ చేశారు. పాఠశాలల హెచ్‌ఎంలు హర్షిత్‌రెడ్డికి శాలువాలు కప్పి సాదరంగా స్వాగతించారు. ఈ సందర్భంగా హర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ తన తండ్రి చంద్రగిరి ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్‌ డాక్టర్‌ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తన అన్న తుడా చైర్మన్‌, చంద్రగిరి వైఎస్సార్‌ సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డితోపాటు తమ కుటుంబమంతా విద్యార్థులకు అన్ని సమయాల్లో అండగా ఉంటున్నామని గుర్తు చేశారు. ప్రతీ ఏడాది అధికారంలో ఉన్నా, లేకున్నా విద్యార్థులకు విద్యా సామగ్రిని అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశం చదువుతోనే అభివృద్ధి చెందుతుందని నమ్మిన మన ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థకు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. నాడు–నేడు పేరుతో విద్యార్థులకు పాఠశాలల్లో నాణ్యమైన మౌలిక వసతులు ఏర్పాటు చేశారని, జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో పౌష్టికాహారం అందిస్తున్నారని గుర్తు చేశారు. పరీక్షా కాలం ముందు ఉందని, విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని సూచించారు.

ప్రజల కోసమే 75 శాతం ఖర్చు పెట్టే ఎమ్మెల్యే

ప్రజలకు అందుబాటులో ఉంటూ, అన్ని విధాలుగా అభివృద్ధి పనులను చేసుకుంటూ, ప్రజలకు తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తూ ఎక్కడా లేని విధంగా తాను సంపాదించుకున్న దానిలో 75 శాతం ప్రజలకు ఖర్చు పెట్టే ఎమ్మెల్యేగా చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పేరు సాధించారని స్థానిక వైఎస్సార్‌ సీపీ నాయకులు తెలిపారు. ఎంపీపీ లోకనాథం, కన్వీనర్‌ నంగా నరేష్‌రెడ్డి, స్టేట్‌ ఫైనాన్స్‌ కార్పొరేషన్‌ డైరెక్టర్‌ వల్లివేడు విక్రమ్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్‌ లింగయ్య, డివిజన్‌ అధ్యక్షుడు హరిప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌ నాయుడు, నాయకులు యతీశ్వర్‌రెడ్డి, రహీం, వినాయక, ఎంపీటీసీలు సురేష్‌, మునిరత్నం నాయుడు, రాజేంద్ర, మధు, సర్పంచులు సునిత, గౌరీశంకర్‌రాజు, భాగ్యలక్ష్మి, యువరాజు, శాంతమ్మ, ఇమ్రాన్‌, అమర్‌నాథ్‌రెడ్డి రమేష్‌, హరీష్‌, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి అలవాట్లు చేసుకోవాలి

పాకాల: విద్యార్థులు మంచి అలవాట్లు నేర్చుకుని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని టీడీడీ శ్వేతభవన్‌ మోటివేషనల్‌ స్పీకర్‌, జూనియర్‌ ఛాంబర్‌ ఇంటర్నేషనల్‌ ఇండియా జోన్‌–26 వ్యక్తిత్వ వికాస నిపుణుడు జేసీఎం.బాబు తెలిపారు. సోమవారం మండలంలోని దామలచెరువు జెడ్పీ హైస్కూల్‌, విజయం ఇంగ్లీష్‌ మీడియం స్కూల్‌, పాకాల హైస్కూల్‌లో విద్యార్థులకు మంచి అలవాట్లు, వ్యక్తిత్వ వికాసంపై లయన్స్‌క్లబ్‌ ఆధ్వర్యంలో అవగాహ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాబు ప్రసంగిస్తూ విద్యార్థులు అవసరమైన నైపుణ్యాలను ఎలా అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. జి.రామయ్య, నాగూర్‌బాషా, హెచ్‌ఎం మహమ్మద్‌రఫి, మహమ్మద్‌, రెడ్డిబాషా, జిలాని, గిరిప్రసాద్‌, బాబు పాల్గొన్నారు.